స్వామివారి కల్యాణంలో అర్చకులు

వైభవంగా వెంకన్న వార కల్యాణం

చిల్పూరు, నవంబర్ 11 : మండల కేంద్రంలోని శ్రీ బుగులు వేంకటేశ్వర స్వామి వార కల్యాణం శనివారం ఆలయంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అర్చకులు ఉత్సవమూర్తులను అలంకరించి వేదమంత్రాలతో పూజలు చేశారు. అనంతరం స్వామివారి కల్యాణాన్ని కన్నులపండువలా నిర్వహించారు. ఆనతరం అన్నదానం చేసిన దాతలు రామోజు భాస్కరాచారి-వసంత హైదరాబాద్ ఉప్పల్ వాస్తవ్యులు అన్నదానం చేయడం జరింగింది. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ దంపతులు పీ శ్రీధర్‌రావు-కిరణ్మయి దంపతులు, ఈవో బీ లక్ష్మి ప్రసన్న, ఆలయ శాశ్వత దాత దేవస్థానం మాజీ డైరెక్టర్ సంగోజు లక్ష్మీ-మోహన్ దంపతులు, ప్రధాన అర్చకులు బ్రహ్మనపల్లి రవీందర్‌శర్మ, సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు, సిబ్బంది రమేశ్, వీరన్న, విశాల్, రాజశేఖర్, మహేశ్, మల్లికార్జున్, లక్ష్మి భక్తులు పాల్గొన్నారు.

కడియం శ్రీహరిని గెలిపిస్తాం..

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నియోజకవర్గ ఎస్సీ సెల్ కన్వీనర్ రమేశ్

జఫర్‌గఢ్, నవంబర్ 11 : బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరిని లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించుకుంటామని నియోజకరవర్గం మాదిగ, మాదిగ ఉపకులాల నాయకులు శనివారం అన్నారు. జఫర్‌గఢ్‌లోని బీఆర్ఎస్ కార్యాలయంలో నియోజకవర్గ ఎస్సీసెల్ కన్వీనర్ కనకం రమేశ్ మాదిగ నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గంలోని మాదగలు, మాదిగ ఉపకులాల సంపూర్ణ మద్దతు కడియం శ్రీహరికేనని తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థి ఇందిర మాదిగలందరూ తనవైసే ఉన్నారని తెలపడం హాస్యాస్పదమన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డమీది వెంకటస్వామి, కుమార్, తాటికాయల బాబు, సైదులు, పరశురాములు మాజీ జడ్పీటీసీ కాసర్ల దర్గయ్య, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మొగిలిపాక నర్సింగం, చింత జోసెఫ్, మాజీ ఎంపీటీసీ ఎల్లయ్య పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగంపై అవగాహన చేస్తున్న కళాకారులు

ఫకీర్‌తండాలో ఓటు హక్కుపై అవగాహన

చిల్పూరు, నవబంర్ 6 : మండల కేంద్రంలోని రాజవరం గ్రామ పంచాయతీ పరిధిలోని ఫకీర్‌తండాలో తెలంగాణ సాంస్కృతిక సారథులతో శనివారం నిర్వహించిన ఓటు హక్కు వినియోగంపై గ్రామ ప్రజలకు జానపద గీతాలతో ఓటు ప్రాధాన్యతను వివరించారు. కళాకారులు పిన్నమల్ల సాంబయ్య, ఎడవెల్లి విజయ్య, గడిపే బాలయ్య, తిప్పర్తి శ్రీనివాస్, బొమ్మెర రవి, బావండ్లపల్లి చిరంజీవి, ముక్కెర సంపత్ కుమార్, గ్రామస్తులు యువజన నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా సోమేశ్వరస్వామి మాస కల్యాణం

పాలకుర్తి నవంబర్11: సోమేశ్వర లక్ష్మీనరసింహాస్వామి దేవాలయ సన్నిధిలో శనివారం అమ్మవారి ఆలయంలో చండికాసమేత సోమేశ్వర స్వామి వారికి మాస కల్యాణం వైభవంగా నిర్వహించారు. భక్తులు పాల్గొని కనులారా తిలకించి తరిం చారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

సోమేశ్వరస్వామి మాస కల్యాణం

ఆశీర్వదించండి.. మరింత అభివృద్ధి చేస్తా

- బీఆర్ఎస్ స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి
- గ్రామాల్లో ఆత్మీయ సమావేశాలు

పల్లగుట్టలో మాట్లాడుతున్న కడియం శ్రీహరి

చిల్పూరు, నవంబర్ 11 : ఎన్నికల్లో నిండుమనసుతో తనను ఆశీర్వదించాలని, స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి కోరారు. మండలంలోని గార్లగండా తండా, ఫతేపూర్, కృష్ణాజిగూడెం, పల్లగుట్ట, దేశాయితండా, నష్కల్ గ్రామాల్లో శనివారం నిర్వహించిన బీఆర్ఎస్ ఆత్మీయ సమావేశాలకు ముఖ్య అతిథిగా కడియం శ్రీహరి హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు, ఆయా గ్రామాల ప్రజలు డప్పుచప్పుళ్లతో ఘన స్వాగతం పలికారు. అనంతరం నిర్వహించిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తనను స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం ఇచ్చారని, ప్రజలు ఆశీర్వదిస్తే నిజాయతీగా, అవినీతికి తావులేకుండా ప్రజాసేవ చేస్తాన్నారు. 1994-1999, 2008లో ఎమ్మెల్యేగా, మంత్రిగా సేవలందించానని తెలిపారు. 2014లో ఎంపీగా, అనంతరం డిప్యూటీ సీఎంగా బాధ్యతలు నిర్వహించి సీఎం కేసీఆర్ సారథ్యంలో సేవలందిచానన్నారు. రాజకీయాలను ప్రజాసేవకే వినియోగాగించాను తప్ప ఏనాడు స్టేషన్‌ఘన్‌పూర్ ప్రజలకు తలవంపులు తెచ్చే పని చేయలేదని వివరించారు. పోరాడి సాధించుకున్న రాష్ట్రంలో సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంను అన్నపూర్ణ తెలంగాణ మార్చి వ్యవసాయాన్ని పండుగలా మార్చారని తెలిపారు. రైతుబంధు, రైతుబీమా అమలు చేయడంతో పాటు వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నారని తెలిపారు. బీఆర్ఎస్ చేసిన సంక్షేమ పథకాలను, భారత రాష్ట్ర సమితి ఎన్నికల మ్యానిఫెస్టోను బీఆర్ఎస్ అధినేత తెలంగాణ రాష్ట్ర సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టో కేసీఆర్ బీమా, ప్రతి ఇంటికి 5 లక్షల బీమా, కేసీఆర్ ఆరోగ్య రక్ష 15 లక్షలు, అన్నపూర్ణ పథకం అందరికీ సన్నబియ్యం, సౌభాగ్యలక్ష్మి రూ. 3వేలు, ఆసరా పెన్షన్ 5016, గ్యాస్ సిలిండర్ రూ.4 వందలకే, రైతుబంధు రూ.16,000, అగ్రవరణ పేదలకు గురుకులాలు, మహిళా సమాఖ్యలకు సొంత భవనాలు, హైదరాబాద్‌లో మరో లక్ష డబుల్ బెడ్‌రూం ఇండ్లు.. ఇలా కొత్తగా ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోను ప్రజలు తెలియజేస్తూ గ్రామంలోని నియోజకవర్గంలోని ప్రలకు గడప గడపకూ తీసుకెళ్లి ప్రజలకు వివరించి కాంగ్రెస్, బీజేపీ ఎత్తులను చిత్తు చేయాలని పిలుపునిచ్చారు. సీఎం కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలకు అనుగుణంగా విడుదల మ్యానిఫెస్టోను చేశారన్నారు. నవంబర్ 30న బీఆర్ఎస్ పార్టీ, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం నుంచి అత్యంత అధిక మోజార్టీతో కారుగుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ ఎడవెల్లి కృష్ణారెడ్డి, చిల్పూరు ఆలయ చైర్మన్ పోట్లపల్లి శ్రీధర్‌రావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు భూక్యా రమేశ్‌నాయక్, ఎంపీపీ బొమ్మిశెట్టి సరితాబాలరాజు, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు మామిడాల లింగారెడ్డి, మాజీ ఎంపీపీ వంగాల జగన్మోహన్ రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ చిర్ర నాగరాజు, మండల రైతుబంధు కో ఆర్డినేటర్ జనగామ యాదగిరి, వైస్ ఎంపీపీ సరితానర్సింహులు, నియోజకవర్గ కో ఆర్డినేటర్ పోల్లెపల్లి రంజిత్‌రెడ్డి, కేశిరెడ్డి మనోజ్‌రెడ్డి, నియోజవర్గ సోషల్‌మీడియా కో ఆర్డినేటర్ రంగు రమేశ్, నియోజకవర్గ ఎస్సీ సెల్ కో ఆర్డినేటర్లు ఇల్లందుల సుదర్శన్, గడ్డమీది వెంకటాస్వామి, మార్కెట్ డైరెక్టర్లు బత్తుల రాజన్‌బాబు, చాల్లరపు శ్యామ్‌సుందర్‌రెడ్డి, రంగు హరీశ్, దేవస్థానం డైరెక్టర్లు, కుంచాల సంపత్‌రాజ్, పోషయ్య, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు వేల్పుల గట్టయ్య, బీఆర్ఎస్ మండల నాయకులు బొమ్మిశెట్టి బాలరాజు, పోన్నం శ్రీనివాస్, ఎండీ షకీల్, గ్రామాల సర్పంచ్‌లు తులసీ, రూప్లానాయక్, పుట్ట అంజలిదేవీ రవీందర్‌రెడ్డి, బొట్టు మానస, సోని, కర్నెకంటి స్వప్నవెంకటేశ్, ఉద్దెమారి రాజ్‌కుమార్, ఎద్దు నూరి రవీందర్, లోడెం రజితారవీందర్, ఎంపీటీసీలు నర్సింహులు, భూక్యా యాదగిరి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు జక్కుల రాజయ్య, ఎనగందుల రత్నకర్‌రెడ్డి, ఆరూరి స్వామి, ఇల్లందుల హరిబాబు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు క్లస్టర్లు, బుత్‌కన్వీనర్లు, మాజీ సర్పంచ్‌లు భూక్యా సుధాకార్‌నాయక్, సాదం వెంకటయ్య, పేరాల సుధాకార్,కొయ్యడ రామ్‌దాస్, ఎల్లయ్య, మాజీ ఎంపీపీలు సంపత్, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

కడియంను గెలిపించాలని సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ల ప్రచారం

స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 11 :బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి గెలిపించాలని కోరుతూ తెలంగాణ, ఆంధ్రాకు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. శనివారం మండల కేంద్రంతోపాటు, చిల్పూర్ మండలం పల్లగుట్టలో ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్ట్‌తో ఐటీ ఉద్యోగులు తెలంగాణకు వ్యతిరేకంగా ఉన్నారనే అసత్య ప్రచారం జరుగుతున్నదని, ఇందులో వాస్తవం లేదన్నారు. మంత్రి కేటీఆర్ కృషితో తెలంగాణకు అనేక సాఫ్ట్‌వేర్ కంపెనీలు వచ్చాయని, దీంతో వేలాది మందికి ఉపాధి లభిస్తున్నదన్నారు. హైదరాబాద్ తరువాత రెండో స్థానంలో ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధిలో ఉంటుందన్నారు.

ఫేక్ న్యూస్‌పై పోలీసులకు ఫిర్యాదు

దేవరుప్పుల ఎస్సైకి ఫిర్యాదు చేస్తున్న బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్‌చార్జిలు

దేవరుప్పుల, నవంబర్ 11: ఎర్రబెల్లి తన నామినేషన్‌ను విత్‌డ్రా చేసుకున్నారని వాట్సాప్, ఫేస్‌బుక్‌ల్లో తప్పు డు పోస్టులు పెట్టిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని దేవ రుప్పుల బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్‌చార్జిలు ఎస్సై శ్రా వన్‌కుమార్‌కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షుడు దాసగోని భరత్, కోఆర్డినేట్ గుండె రమేశ్, ప్రధాన కార్యాదర్శి కాముని నర్సింహస్వామి మాట్లాడుతూ ఎర్రబెల్లి తన నామినేషన్ ఉపసంహరించుకుని అతడి సతీమణి ఉషమ్మను బరిలో నిలిపినట్టు తప్పుడు రాతలు రాయడమేకాక, 10వ తేదీన ఉషమ్మ వేసిన నామినేషన్ ఫొటోను దానికి జత చేశారన్నారు. ఈ పోస్టులు పెట్టిన వారిపై ఫార్వర్డ్ చేసిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసు కోవాలని ఎస్సై శ్రావణ్‌కుమార్‌ను వారు కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌వీ మండలాధ్యక్షుడు పందెన బోయిన మధు, పార్టీ యూత్ మండల అధ్యక్షుడు నవీన్ నాయక్ ఉన్నారు.

లింగాలఘనపురంలో బీఆర్ఎస్‌కు ఎదురేలేదు

జడ్పీటీసీ వంశీధర్‌రెడ్డి

లింగాలఘనపురం, నవంబర్ 11 : మండలంలో బీఆర్ఎస్‌కు ఎదురేలేదని.. కడియంకు భారీ మెజార్టీ లభిస్తుందని జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రానికి చెందిన పలువురు బీజేపీ శ్రేణులు ఆ పార్టీని వీడి నెల్లుట్లలోని బీఆర్ఎస్ కార్యాలయ ఆవరణలో శనివారం చేరిపోయారు. వారందరికీ పార్టీ కండువాలు కప్పి గుడి వంశీధర్‌రెడ్డి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలే అభ్యర్థుల గెలుపునకు బాటలు వేస్తున్నాయన్నారు. కార్యకర్తలంతా అప్రమత్తంగా ఉండి ఓటర్లను చైతన్యపరచాలన్నారు. ప్రతి ఓటూ బీఆర్ఎస్ ఖాతాలోనే పడేలా శ్రమించి ఒక్క ఓటూ పక్కకు వెళ్లొద్దన్నారు. మండలంలో క్లస్టర్ ఇన్‌జార్జిలను, బూత్‌లెవల్ కన్వీనర్లను, బూత్ లెవెల్ కమిటీ సభ్యులనూ వేసినట్లు తెలిపారు. వీరికి తోడు గ్రామ అధ్యక్ష కార్యదర్శులు, కమిటీ సభ్యులు, అనుబంధ సంఘాల నాయకులూ ప్రతి రోజూ సమావేశమై ప్రణాళికను వేసుకుని ముందుకు వెళ్లాలన్నారు. ఈ ఒక్క నెల కార్యకర్తలు కంటిపై కునుకు లేకుండా శ్రమించాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు దూసరి గణపతి, కాటం విజయకుమార స్వామి, ఎడ్ల రాజు, బోయిని జంపన్న, ఉప్పల మధు, మల్గ శ్రీశైలం, యాదగిరి, ఏదునూరి నాగరాజు, లింగాల ఆదిత్య, ఆర్ భాస్కర్, జీ కరుణాకర్, కల్యాణ్, గణేశ్, బాచి, మధు, గోపాల్, ఓ కుమార్ పాల్గొన్నారు.

బీజేపీ శ్రేణులను పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న జడ్పీటీసీ వంశీధర్‌రెడ్డి